శ్రీరస్తు శ్రీ లలితాదేవ్యైనమః శ్రీరస్తు

# సిడ్నీపురీ శారదా స్తోత్రమాల



## శ్రీ లలితా సహస్రనామ

## పద్య నమస్సుమాంజలి

ప్రధమ సంపుటము

భక్తి ప్రపత్తులతో


తూములూరి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి

సిడ్నీ (ఆస్ట్రేలియా)

# ప్రేరణ

సత్వగుణం, సదాచారాలే సిరిసంపదలుగా గలిగిన వంశంలో ‘సాలిగ్రామఖనిన్ జనించునె కదా జాత్యల్పపాషాణముల్’ అనే పండితవాక్యాన్ని ఋజువు చేయడానికేనన్నట్లు పుట్టి, కడుపులో చల్ల కదలకుండా ఉన్న రాష్ట్రంలోనే ఉద్యోగం చేసుకుంటూన్నవాడిని - దూరపుకొండలు నున్నగా ఉంటాయనే ఊహతో, ఆశలతో, అలవోకగా ఓ అప్లికేషన్ పారేసి, అనుమతి లభించినా అలసత్వంతో ఆలస్యం చేసి, ఆఖరిక్షణంలో వచ్చిపడ్డానీ ఆస్ట్రేలియాకి. కుటుంబంలో అనూచానంగా ఉన్న దైవవైదికభావాల మీద అంతగా పట్టుదల లేనివాణ్ణి.

కాలం మారుతూన్నకొద్దీ, వయసు పైబడుతూన్నకొద్దీ, కాసిని కాసులు కళ్లముందు కళకళలాడుతూన్నకొద్దీ, దైవం మీద భక్తి కన్నా భయం పెరగడం సహజం. అందుకోలేనివాటికోసం అఱ్ఱులు సాచడం, పక్కవాళ్లు సాధించింది మనకీ లభ్యం కాలేదని విచారించడం, వాటికోసం ఓ దేవుణ్ణి (అందుకోసమే ఉన్నాడనుకుని) పలుమార్లు వేధించడం, సాధించడం, కుదరకపోతే ఆ దేవుణ్ణొదిలి మరో దైవాన్ని పట్టుకోవడం, చివరికి ఏదో ఒక దేవుడికి విసుగొచ్చేసి “ఇదిగో! అఘోరించు” అని ఓ చెయ్యి విదిలిస్తే, దానికే బ్రహ్మానందపడిపోవడం, అదే నిజమైన దైవమనుకోవడం - ఇదీ ఈకాలం సామాన్యుడి దైవచింతనా కార్యక్రమం.

నేనూ అదేరకం. చిన్నప్పుడెప్పుడో అమ్మ పోరుపడలేక ఏవో తెలుగు శతకాల్లో పద్యాలూ, అమ్మవారిమీద ధ్యానశ్లోకాలూ పుక్కిటబట్టుకున్నవాణ్ణి. సాహిత్యాసక్తి మొదటినుంచీ నాకున్న బలహీనత. ఏవైనా క్రొత్తపదాలూ, ప్రయోగాలూ దొరుకుతాయనే ఆశతో ఈ పద్యాలు వల్లించేవాణ్ణే కాని భక్తి మాత్రం లేదనే చెప్పాలి.

ఆస్ట్రేలియాకి వచ్చిన క్రొత్తలో అడపా దడపా ఎవరో భక్తులు లలితా, విష్ణుసహస్రనామ పూజలు చేసుకుంటూ, భోజనానికి పిలవడంతో వారిళ్లకి వెళ్లడం భోజనం మీద ప్రీతి తప్పితే భగవంతుని మీద భక్తి అంతంత మాత్రమే! ఈ దేశంలో నాకంటె ముందునుంచీ ఉంటూన్న పెద్దలు (వారిని మహర్షులంటాను నేను) కొందరు పెట్టిన ఈ ఆచారం నాబోటిగాడికి బాగా ఉపయోగించింది - కన్యాశుల్కంలో గిరీశం జంధ్యప్పోచలాగా.

ఓసారిలాగే, 2001లో అనుకుంటా - ఓ సంపన్నదంపతులు శ్రీమతి మాల, డా. శ్రీనివాసన్ గారలు, వారింటికి లలితాసహస్రనామపూజకి రమ్మన్నారు. మేం వారికి పెద్దగా పరిచయం లేకపోయినా, ఎల్లాగో పట్టుకుని మమ్మల్ని పిలిస్తే నేనూ, మా శ్రీమతి వసుంధర వెళ్లాం. వారింట్లో ఒక ప్రత్యేక గదిలో శారదాంబ పేరున లలితా అమ్మవారి విగ్రహం పెట్టి పూజాపునస్కారాలు జరుపుతున్నట్లు తెలిసింది. అక్కడే వారు లలితాసహస్రనామపూజ చేస్తూంటే ప్రేక్షకుడిగా కూర్చున్నాను. ఆ విగ్రహం ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ఆనాడు పూజయ్యాక నమస్కరించి, భోంచేసి వచ్చేశాం. ఆ దంపతులా అమ్మవారి విగ్రహానికి అప్పటికి మూడేళ్లుగా ప్రతి పౌర్ణమికీ అభిషేకం, నిత్యం పూజలు చేస్తున్నారనీ, ఆ కార్యక్రమాల్లో భక్తులెందరో బృందంగా ఏర్పడి వారికి సహకరిస్తున్నారనీ చెప్పుకుంటూంటే విన్నాను. కాని పెద్దగా పట్టించుకోలేదు.

ఓ ఆర్నెల్లు పోయాక, మళ్లీ ఎవరింట్లోనో పూజ సందర్భంగా ఆ శ్రీనివాసన్ దంపతులు కలిశారు. "మా అమ్మవారి దగ్గర దేవీమాహాత్మ్యం పారాయణతో పూజచేసిపెట్టాలి" అనడిగారు. నాది 'శ్రుతపాండిత్యమే' కాని విస్తృతపాండిత్యంకాదని ఎంత చెప్పినా వారి పట్టుదల వారిదే ! 'నామనసుకి తోపించిన' విధంగా ఆనాటి కార్యక్రమం నడిచింది. నాడు వివిధ అధ్యాయాలవద్ద కాళీ, చండీ, లక్ష్మీ, సరస్వతీ, దుర్గా రూపాల్లోని అమ్మవారిని సిడ్నీ సజ్జనమానసాబ్జనిలయే శ్రీ శారదాం భావయే!

అంటూ ఆశువుగా శ్లోకాల్తో ప్రస్తుతించడం - నా ప్రజ్ఞ కాదు - ఆ 'పెద్దమ్మ' ఆజ్ఞ మాత్రమే ! ఇదివరకెప్పుడైనా తెలుగు పద్యాలొకటో రెండో గిలికానేమో కాని సంస్కృతశ్లోకాల జోలికెప్పుడూ పోలేదు. అటువంటిది అలా అప్రయత్నంగా వస్తే ఆనందం నాకన్నా అందరిదీ ఆనాడు.

నాటినుండీ వారింట్లో జరిగే పెద్దపూజలకి వెళ్లి కూర్చోవడం అలవాటుగా అయింది. ఆ పూజలకొచ్చే భక్తులసంఖ్య బాగా పెరగడంతో, ఉన్న వసతిగృహం (ఆస్ట్రేలియా స్థాయికది పెద్ద భవంతి అనే చెప్పాలి) చాలదనుకుని సిడ్నీలోనే డ్యూరల్ అనే గ్రామప్రాంతంలో 20 ఎకరాలున్న స్థలం ప్రయత్నించి తీసుకున్నారా దంపతులు తమ శక్తికి మించిన భారమనైనా వెనుకాడకుండా. శారీరిక, మానసిక, ఆర్థిక శ్రమలను లెక్కచెయ్యకుండా ఆ దేవికి ఆలయం నిర్మించాలనే పట్టుదలతో. ఈ విశాలస్థలంలోని ఒక సావడి వంటి దానిని మందిరంగా రూపొందించి, పూర్వపు ఇంటిలో నుంచి అమ్మవారిని కదిలించి తెచ్చి అక్కడ ప్రతిష్ఠించారు. ఆ పూర్వపు ఇంటిని కొంత నష్టానికి అమ్మేసి, తమ నివాసాన్ని కూడా ఇదే ప్రాంగణంలోని మరో చిన్న ఇంటికి మార్చుకున్నారు.

పూర్వం ఉన్నచోట తమ నివాసం, దేవి ఆవాసం ఒకే వాసంక్రింద ఉండటంతో అన్ని పనులూ తేలికగా అయ్యేవి. ఈ క్రొత్తచోట ఇవి రెండూ వేరుగా దూరంగా ఉండటంతో లంకమేత, గోదావరీతగా తయారయింది. పైగా, ఈచోట పూర్వం శిథిలావస్థలో ఉన్న పూలమొక్కలపెంపక వ్యాపారాన్ని పునరుద్ధరించి, దేవ్యాలయ నిత్యనిర్వహణకు ఉపయోగపడేటట్లు చేద్దామనే తాపత్రయంతో శారీరిక, ఆర్థికశ్రమలు పడుతూన్నా, ఆ దంపతులిద్దరూ, విదేశాల్లో ఉద్యోగ విద్యాభ్యాసాలు చేస్తున్న వారి పిల్లలూ, మానసికోత్సాహాన్ని మాత్రం కోల్పోకపోవడం - ఆ అమ్మవారి చలవే !

ఈ తాపత్రయాలవల్ల అమ్మవారి పూజలకేం లోటు కలుగుతుందోననే భయంతో "పౌర్ణమి అభిషేకం కాస్త మీరు చేసిపెట్టగలరా? మీకు మేం సహకరిస్తాం!" అని అడిగితే వారి భయం కన్నా నాకు భయం మించిపోయింది. 'ఏం తప్పు జరుగుతుందో మనవల్ల ఈ అమ్మవారికి. నాకెందుకొచ్చిందిది!' అని బాగా తటపతాయించాను. 'సరే! ఓసారి చేస్తే వాళ్లే నచ్చలేదంటారు. ఆ అమ్మవారే నేను చేసింది నచ్చకపోతే ఇంకోళ్లని చూసుకుంటుంద'నుకుని ఆమాటే చెప్పేశాను. కాని వారి పట్టుదలకు తల ఒగ్గక తప్పిందికాదు. మరో ముగ్గురు అర్చనావిధానాగ్రగణ్యులు, దేవీభక్తుల సహకారంతో ఈ క్రొత్త ప్రాంగణంలో నవవిధ ద్రవ్యాలతో మొదటి పౌర్ణమినాటి అభిషేకం ఎలాగో నా 'శ్రుతపాండిత్య' ధోరణిలో కానిచ్చాను.

మొదటినుండీ అత్యంత భక్తిశ్రద్ధలతో విశ్వసనీయంగా అమ్మవారిని సేవిస్తున్న కొందరు భక్తులు అభిషేకమూ, పూజా. త్వరగా పూర్తవాలనీ (ఇళ్లకు తిరిగివెళ్లి మర్నాడు ఆఫీసులకు వెళ్లాలనీ) ఆదేశించారు. అంతవరకూ ఆచారంగా వస్తూన్న పద్ధతిలో దేనిని తొలగించాలో తెలియని అయోమయంలో, భక్తుల ఆదేశానుసారం ఆ నాడు అభిషేకం తర్వాత జరిగే లలితాసహస్రనామ పూజకు బదులు లలితా త్రిశతీనామావళితో పూజ చేసినా రాత్రి 12 గంటలు దాటింది మొత్తం కార్యక్రమం. అభిషేకమూ, పూజా త్వరగా ముగియలేదని భక్తులకూ, ఇదివరకెప్పుడూ పౌర్ణమినాడు లలితాసహస్రనామపూజ జరగకుండాలేదని శ్రీ నివాసన్ దంపతులకూ, పూజాపరాకాష్ఠయైన మంత్రపుష్పాన్ని తగినంత శ్రద్ధగా చెయ్యలేకపోయానని నాకూ, "నిన్నీ పనికి పురమాయిస్తే తొల్చేస్తావా ఇల్లాగ!" అని బహుశ ఆ దేవికి కూడా - అందరికీ అసంతృప్తి కలిగిందానాడు. 'ఇదెక్కడి పరిస్థితి భగవంతుడా! వీళ్లల్లో ఏ ఒక్కరైనా నన్ను నిలేస్తే నా గతేంకాను?' అనుకున్నా.

వారం తిరక్కుండానే ఆపనీ అయ్యింది. ఆ ఆదివారం నాడు శ్రీమతి మాలాగారు అడగనే అడిగేశారు 'పౌర్ణమినాడు లలితాసహస్రనామపూజ చెయ్యలేదేంట'ని - మృదువుగానే అనుకోండి. సమయాభావం, భక్తుల అభిప్రాయం, వారి సాధకబాధకాల గురించి చెప్పాను. "మీకంతగా అమ్మవారికి లలితాసహస్రనామపూజ చేద్దామని ఉంటే నెలకోసారి ఓ ఆదివారంనాడు నేను వచ్చి మీకాపనిలో సహకరిస్తాలెండి!" అని సర్దబోయాను. "నెలకోసారీ, ఆదివారం ఏమిటీ? ప్రతి శుక్రవారం ఎందుకు చెయ్యకూడదు లలితాసహస్రనామపూజ? ఈ అమ్మవారికి మేం ఎందుకు తక్కువ చెయ్యాలి ఈ క్రొత్తచోటులో?" అన్నారావిడ. వారి పట్టుదలకి ఆశ్చర్యపోయాను. "శుక్రవారం అయితే సాయంత్రం ఆఫీసు అయ్యాకగాని నేను రాలేనండి. ఉదయం చేసేసుకుంటే మీకు వీలేమో!" అని తప్పుకోబోయాను. "అసలు శుక్రవారం సాయంత్రం పూజిస్తేనే ఈ దేవికి ప్రీతి. అప్పుడే చేద్దాం. మీరొచ్చి కూర్చోండి చాలు. వచ్చే శుక్రవారమే మొదలెడదాం. శాస్త్రోక్తంగా మటుకు కావాలి మాకు. సమయనిబంధనలేమీ అడ్డం కాకూడదు. వీలున్న భక్తులొస్తారు. ఎవరికోసమూ సర్దుబాట్లు చేసుకోవలసిన పనిలేదు." అన్నారావిడ ఎంతో దృఢంగా.

అల్లాగే ఆ శుక్రవారం సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభించాం శ్రీ సూక్తవిధానంతో లలితాసహస్రనామ, ఖడ్గమాల, లలితా త్రిశతీ నామావళితో పూజ. నేను నామాలు చదువుతూంటే డా. శ్రీనివాసన్‌గారు లోపల పూజ చెయ్యడం, వారి శ్రీమతి మాలాగారు పూజ యేర్పాట్లు చూడటం, నైవేద్యం తయారుచేసి వచ్చి కూర్చుని చదవడం - వారి శ్రద్ధకి ముచ్చటేసింది. "ఇంతటి శ్రద్ధాభక్తులతో అర్చిస్తున్న వీరిని చల్లగా చూడవమ్మా ! వీరి సంకల్పం నెరవేర్చి ఈ శుక్రవారం పూజలు వారి కోరిక ప్రకారం శాస్త్రోక్తంగా జరిపించుకో ! " అని ఆ అమ్మవారిని ప్రార్థించి, "శ్రీ మాతా!" అని ప్రారంభించిన శ్లోకంతో **"సిడ్నీపురీ శారదా!"** అనే మకుటంతో

మంత్రపుష్పం సమర్పించాను. అదీ, దాని తర్వాతి రెండు శ్లోకాలూ నా అధీనం వల్ల వచ్చినవి కావు - పూర్తిగా "పరాధీనమే" ! పూజ మొత్తానికే మంత్రపుష్పాన్ని పరాకాష్ఠగా భావించే నాకే ఆ శ్లోకాలు ఆ మంత్రపుష్పానికే కుందకుసుమాలుగా తళుక్కుమనిపించాయి. "ఇదీ అంబకు కావలసిన పూజ" అని ఆ దంపతులు మురిసిపోయారు పాపం !

అలా మొదలైన ఈ వ్యాసంగం నాటినుండీ సాగుతూనే ఉంది. భక్తులు వారివారి వీలునుబట్టి వస్తూంటారు. వచ్చినవారిలో పూజయ్యేదాకా ఉన్నవారందర్నీ భోజనం చేసేదాక వదలిపెట్టరా దంపతులు. "వారమంతా ఎదురుచూస్తుండే సువర్ణక్షణాలను ఈ పూజకోసం వినియోగించండని ఎవర్నైనా అడిగే హక్కు మాకెక్కడిది?" అని ఎవరికోసం నిరీక్షించకుండా ఈ కార్యక్రమాన్ని అవిచ్ఛిన్నంగా నిర్వహిస్తున్న ఆ దంపతుల ధృతి శ్లాఘనీయం.

ప్రతి సంవత్సరం పెద్ద యెత్తున వసంత, శరన్నవరాత్రులలో నిత్య హోమ, పూజ, దేవీ మాహాత్మ్య, సుందరకాండ పారాయణాది కార్యక్రమాలు నిర్వహిస్తారా దంపతులు. లలితా సహస్రనామ పూజ ఎప్పుడు జరిగినా, మంత్రపుష్పానికో కొసమెఱుపు అలవాటయిపోయింది. ఓ నామానికో, వీలుంటే సహస్రనామావళిలోని ఒక శ్లోకపాదంలోని నామాలకో నాకా సమయంలో ఆ పరాశక్తి ప్రేరేపించిన భావనలతో, పడదోసుకొచ్చే పదాల్తో రూపొందిన శ్లోకసముదాయమే నా వినయవినమిత సువర్ణ పుష్పాంజలి ఆ అమ్మవారికి.

ఆ శ్లోకాలన్నీ ఎప్పటికప్పుడు ఇంటికి రాంగానే రాసిపెట్టుకునేవాణ్ణి. వీటిని ఓ పుస్తకరూపంలో నిబద్ధిస్తే, నన్ను పలికించిన ఆ అమ్మను మరింతమంది స్మరించి తరించే అవకాశం కలుగుతుందని ఆశ. ఇవి ఆశువుగా, భాషాజ్ఞానశూన్యుని నోటిద్వారా వచ్చినవి కాబట్టి వీటిల్లో ఎన్నో వ్యాకరణ, సంధి, సమాస దోషాలుండి ఉండవచ్చును.

గంగావాహిని స్వచ్ఛమైనా ఆ ధారను బయటకు తెచ్చే గొట్టంలోని మాలిన్యం ఆ జలానికి అంటుకోక తప్పనట్లే ! నాకే కొన్ని అలాంటివి కనిపించినా - అవి తప్పులు కాకపోవచ్చేమో - ఆశుధారగా పలికించిన వాటిని సవరించే అధికారం, అర్హతా నాకు లేదు. అందుకు తగిన భాషాపాండిత్యం, భవానీభావనా పటిమ ఉన్న పండితులను అభ్యర్థించవలెనని అనుకుని వాటినలాగే ఇందులో పొందుపరచాను. తేలికగా ఉండాలని వీటిని చిన్న సంపుటాలుగా సమకూరుస్తున్నాను. అందులో ఇది ప్రథమ సంపుటం.

నూతన సాహిత్యప్రక్రియలకోసం, సమాసవిలాసాల కోసం, పదాడంబరం కోసం వెతక్కుండా దేవీనామార్థం, భావాలను ఈ శ్లోకాల్లో గ్రహించి నన్ను ఆశీర్వదించమనీ, తమతమ భక్తిశక్తుల మేఱకు సిద్ధీశారదాదేవీ అనుగ్రహ పాత్రులు కావలసిందనీ భక్తశిఖామణులైన పాఠకులను అభ్యర్థిస్తున్నాను.

శా. దేవానాం నతు పూజతే మురహరిం నాలభ్యతే మాలికాం
దైవజ్ఞం ననివేదనం కమలజం నాలభ్యతే సత్ఫలం
మాహేంద్రాపి నకుర్వతే హరనుతిం క్షీరం నలభ్యం ఘృతం
పుష్పం వృక్ష సుధేనునామవతరం శ్రీ శారదా రూపిణః !!

(**6** ఏప్రిల్ **2003** నాడు దేవీసప్తశతీ పారాయణ సందర్భంగా చెప్పినవి.)

అవ్యాజకరుణామూర్తి అనుగ్రహాన్ని సదా ఆకాంక్షించే

**- తూములూరి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి**

# శ్రీ లలితా సహస్రనామ స్తుతి

*శ్లో. శ్రీ మాతా శ్రీ మహారాజ్ఞీ శ్రీ మత్సింహాసనేశ్వరీ !*
*చిదగ్నికుండ సంభూతా దేవకార్య సముద్యతా !!* *1*

శా. శ్రీ మాతా ! సకలాగమాదివిదిత ద్విజ్ఞాన సంపన్నతా !
శ్రీ మా ! తారక మంత్రరాజ మహిమోపేతాన్వితా ! సన్నుతా !
శ్రీ మాత్రాంకితబిందుమధ్య లసితా ! చిన్ముద్ర యోగాన్వితా !
శ్రీ మాతాది సహస్రనామ వినుతా ! సిడ్నీపురీ శారదా !! 1.

శా. విశ్వాంతర్గత సర్వశక్తి ఘనతా సంభావ్య భవ్యాన్వితా !
మంత్రాధిష్ఠిత దేవతాఖిలగణా సంపూజ్యమానాన్వితా !
దివ్యాస్త్రాయుధ శస్త్రశాస్త్రవిలసత్ ప్రజ్ఞాన సర్వజ్ఞ ! శ్రీ
మాహారాజ్ఞి ! సహస్రనామ వినుతా ! సిడ్నీపురీ శారదా !! 2.

శా. శ్రీ సద్వైభవ భోగభాగ్యకలనా సంపద్యశోభాసురా !
మద్బుద్ధి ప్రతిభా ప్రభాస విలసత్ విజ్ఞాన సంపూర్ణతా !
సింహాద్విశ్వసమస్తశౌర్య కలితా యాజ్ఞేయరాజ్ఞాఖ్య ! శ్రీ
మత్సింహాసన ఈశ్వరీ ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 3.

శా. జ్ఞానజ్వాల పరీత భాసుర ప్రభాజాలాంచ హవ్యాగ్నినా
అజ్ఞానావృతమోహపాశ సమిధాన్ ప్రజ్వల్యమానస్తునా
షడ్వర్గాది సమస్తదోషగుణ దగ్ధాగ్నేన యావిర్భవా !
యా చిద్యగ్నియ కుండ సంభవిత ! శ్రీ సిడ్నీపురీ శారదా !! 4.

శా. సృష్ట్యానీక ప్రమోదపాలనరతా కార్యోన్ముఖా దేవతాః !
భ్రష్టాలోచన దుర్విపాక నిహతోత్సాహాత్ సముద్దీపితా !
శిష్టానేక యనేక పుణ్యక్రియతానుత్సాహ ముద్యమ్యతా !
దేవత్కార్య సముద్యతా ! గుణయుతా ! సిడ్నీపురీ శారదా !! 5.

(21-11-2003 శుక్రవారం)

*శ్లో. ఉద్యద్భాను సహస్రాభా చతుర్బాహు సమన్వితా !*

*రాగస్వరూప పాశాఢ్యా క్రోధాకారాంకుశోజ్జ్వలా !!* *2*

శా. సద్యోజాత విభూతి చేతన విరాజోన్మేష తేజన్మయీ !

విద్యుత్వంత ప్రభాస భాసుర మహద్దీప్యైన స్వర్భానవే !

ప్రద్యోతాఖిల విశ్వమండల ప్రభాభాస్వత్తరీ ! ఈశ్వరీ !

ఉద్యద్భానుసహస్రభాసమహితా ! సిడ్నీపురీ శారదా !! 6.

శా. పాశామంకుశ చాపబాణ ధరతే ! దౌర్మంత్ర్య సంహారితే !

ధ్యానాద్యోగ తపోనియమ్యధరతా ! షడ్వైరివర్గాన్ హతే !

ధర్మార్థాన్విత కామమోక్ష పురుషార్థానేక సంప్రత్వదే !

చాతుర్బాహు సమన్వితా ! వరనుతా ! సిడ్నీపురీ శారదా !! 7.

శా. విశ్వాంతర్గత జీవసృష్టికరణీ ! సంజీవజీవన్మయీ !

సర్వాత్మ ప్రతిబింబబింబిత సదారాగానురంజన్మయీ !

ప్రేమౌద్ధత్య మహానురాగమహితానందా సుధీరన్మయీ !

రాగానుత్తమరూపపాశధరతే ! సిడ్నీపురీ శారదా !! 8.

శా. యోధాగ్రేసర గర్వఖర్వకరణాలంకార యావేశయా !

మేధావిర్భవ ప్రజ్ఞతాభినియతా సాలోచితాలంకృతా !

బోధాసక్త ప్రశస్తశాస్త్ర విదితద్విజ్ఞాన సంధీయతా !

క్రోధాకారమహాంకుశోజ్జ్వల ప్రభా ! సిడ్నీపురీ శారదా !! 9.

(28-11-2003 శుక్రవారం)

*శ్లో. మనోరూపేక్షుకోదండా పంచతన్మాత్ర సాయకా !*

*నిజారుణ ప్రభాపూర మజ్జద్బ్రహ్మాండమండలా !!* *3*

శా. పర్వస్యామృత సారసార్ధకలితా రూపేక్షు కోదండతా !

సంకల్పేన మనోవికాస కలనా కార్యేషు సాఫల్యతా !

లక్ష్యజ్ఞాన సులక్ష్యలక్షిత మనోరూపేక్షుకోదండ యా

భ్రూమధ్యేన విహారకాంతిలతికా ! సిడ్నీపురీ శారదా !! 10.

శా. నానావర్ణక సౌరభాంచిత సుధాపూర్ణేన పుష్పాణినా

శబ్దస్పర్శ సురూపగంధరస తన్మాత్రాఖ్య బాణస్తునా

పంచద్వాసన లక్ష్యశుద్ధి మహితా ! సుజ్ఞానసిద్ధిప్రదా !

తన్మాత్రాయుత సాయకాయుధధరా ! సిడ్నీపురీ శారదా !! 11.

శా. బ్రహ్మాండాంతర పూరణార్క యరుణా సద్వర్ణ సంశోభితా !

అంతర్వ్యాపిత సూక్ష్మశక్తి ఘనతా తారుణ్యలావణ్యతా !

సృష్టిర్వ్యాప్త మహానిజాస్యరుణ ప్రాభాపూరమజ్జత్వ స

ద్బ్రహ్మాండాఖిలమండలా ! శుభకళా ! సిడ్నీపురీ శారదా !! 12.

(5-12-2003 శుక్రవారం)

*శ్లో. చంపకాశోక పున్నాగ సౌగంధికలసత్కచా !*

*కురువిందమణిశ్రేణీ కనత్కోటీరమండితా !!* 4

శా. నానాసౌరభ శోభితా బహువిధావర్ణేన పుష్పాణినా

సాలంకారశిరోజగంధసహజశ్రేణీ సువేణీమణీ !

పున్నాగాది సుగంధికాఖ్యకుసుమచ్చాంపేయశోకాత్కచా !

దివ్యత్పుష్పసుగంధమండితకచా ! సిడ్నీపురీ శారదా !! 13.

శా. సౌవర్ణాన్వితరత్నమండితప్రభామాణిక్యరాజన్వతా

భ్రాజద్ద్వాదశ భాస్కరస్థగిత పద్మారాగశ్రేణ్యైర్యుతా !

తేజస్వీ ! కురువిందయన్మణితకోటీరస్య సన్మండితా !

భూజత్కల్ప ! నితాంతభక్తవినుతా ! సిడ్నీపురీ శారదా !! 14.

(8-12-2003 సోమవారం మార్గశిరపౌర్ణమి)

*శ్లో. అష్టమీచంద్రవిభ్రాజదళికస్థలశోభితా !*

*ముఖచంద్రకళంకాభ మృగనాభి విశేషికా !!* 5

శా. లావణ్యద్యుతి ఫాలచంద్రమహితజ్యోత్స్నా సుధారోచిషే !

ద్వైతీయార్థ శశాంకఖండ సమతా నిత్యా మహానిత్యయా !

శోభాయ త్వరితాఖ్య యాద్యకళయా ! కృష్ణాష్టమీచంద్ర వి

భ్రాజత్ఫాల సుశోభితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 15.

శా. కస్తూరీతిలకాంచితేన విలసత్ లాలాటరేఖాన్వితా !

జ్ఞానాద్భాసిత కేంద్రకేంద్రిత మహామార్గార్థ సంప్రేరితా !

చంద్రన్మధ్యకళంకశోభ నిభవత్ కస్తూరి వైశేషికా !

కోటీందు ప్రభవైభవోన్నతముఖీ ! సిడ్నీపురీ శారదా !! 16.

(12-12-2003 శుక్రవారం)

*శ్లో. వదనస్మరమాంగళ్యగృహతోరణచిల్లికా !*

*వక్త్రలక్ష్మీ పరీవాహ చలన్మీనాభలోచనా !!* 6

శా. కించిద్భుగ్న భ్రువేతు తోరణధృతం సౌందర్యతాం త్వన్ముఖమ్

మాంగళ్యద్గృహ మన్మధేన విలసత్ శోభాయమానం సదా

శ్రీ లక్షణ్యా ముఖస్మరాస్య నిలయం మాంగళ్యతోరభ్రువే !

శ్రీం హ్రీం బీజమహీయతా స్మితముఖీ ! సిడ్నీపురీ శారదా !! 17.

శా. చాంచల్యాద్భుత లోచనాభ్ర వదనా ! సాలోచితాలంకృతా !

మాత్స్యాన్యాయమివా స్సమస్త జగతాం సంప్రీతయే పాలయా !

చైతన్యాన్విత వక్త్రలక్ష్మి పరివాహో చంచలామీన శో

భాభాస్వత్తర లోచనా ! సురఘునా ! సిడ్నీపురీ శారదా !! 18.

*శ్లో. నవచంపకపుష్పాభ నాసాదండ విరాజితా !*

*తారాకాంతి తిరస్కారి నాసాభరణ భాసురా !!* 7

శా. చాంపేయత్ కుసుమస్య సుందరతరా నాసా విలాసైర్యుతా !

యా పంచేంద్రియ మానసాఖ్య పద సంభావ్యానుభవ్యాన్వితా !

తారుణ్యాగురు చంపకాభ ఘున నాసాదండ వైరాజితా !

బ్రహ్మానంద సుధామృతాబ్ధి విహరా ! సిడ్నీపురీ శారదా !! 19.

శా. అక్షయ్యాధృత నాసహార యతులాన్నక్షతకోటిప్రభా !

ముక్తారత్న ప్రవాళకాంతి నిరసన్నానావిధైర్భూషితా !

తారాకాంతి తిరస్కృతా హసిత నాసాభరణ ప్రాభాసురా !

సమ్యక్తేజస నాసికాభరణ ! శ్రీ సిడ్నీపురీ శారదా !! 20.

(26-12-2003 శుక్రవారం)

(19-12-2003న బ్రిజ్‌బెన్ వెళ్లుటచే శుక్రవారం పూజలో పాల్గొనలేదు. గనుక 26-12-2003న రెండు శ్లోకములకు చెప్పబడినది.)

*శ్లో. కదంబమంజరీయుక్త కర్ణపూర మనోహరా !*

*తాటంకయుగళీభూత తపనోడుప మండలా !!* 8

శా. సంపద్వైభవ పుష్పమంజరియుతౌ కర్ణేన సంశోభితా !
యాసద్వీక్షణ మార్గణాన్వితమహో యా మార కోదండయా !
రక్తారుణ్య కదంబమంజరియుతః కర్ణే ! మనోహారితే !
శ్రీకారాన్విత కర్ణరేఖ యుగళే ! సిడ్నీపురీ శారదా !! 21.

శా. శబ్దబ్రహ్మగుణాత్మకం సువిమలం యాకాశ సన్మండలం
యా వ్యోమాధిప తారకాధిపతయే తేజోర్యశోధీధియాం
తత్కాంతి ర్యుత సర్వశబ్దమహితా త్వత్కర్ణ సద్భూషణం
తాటంకద్వయ సూర్యచంద్ర విలసే ! సిడ్నీపురీ శారదా !! 22.

(2-1-2004 శుక్రవారం)

*శ్లో. పద్మరాగ శిలాదర్శ పరిభావి కపోలభూః !*

*నవ విద్రుమ బింబశ్రీ న్యక్కారి రదనచ్ఛదా !!* 9

శా. స్నిగ్ధత్వేన నతే సమం మణిగణం త్వద్గండభాగోన్నతం

నైర్మల్యేన కపోలభాగమతులం యాదర్శమాదర్శయా

లావణ్యం ఘనతేజ భాగ్యమహితం యాపద్మరాగాన్వితా

యాదర్శాత్పరిభావి గండయుగళే ! సిడ్నీపురీ శారదా !! 23.

శా. శ్రీ మద్విద్రుమ రక్తవర్ణరుచిరస్తేజస్తిరస్కారయా !

మాధుర్యాన్విత బింబసత్ఫలవరా వర్ణేపి కింతుల్యయా !

ఓష్ఠ్యాయా నవవిద్రుమస్య ఘనబింబశ్రీ తిరస్కారయా !

మాధుర్యాన్విత భాషిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 24.

(7-1-2004 బుధవారం పుష్యపౌర్ణమి)

*శ్లో. శుద్ధవిద్యాంకురాకార ద్విజపంక్తిద్వయోజ్జ్వలా !*
*కర్పూరవీటికామోద సమాకర్షద్దిగంతరా !!* *10*

శా. శ్రీ విద్యామృత తత్త్వమర్థ ఘనసారోదార బీజాకృతా !
హ్రీంకారాఖ్య సుకంధరా విహరతా తేజస్వయా సింహికా !
వేదజ్ఞాన విశుద్ధవేద్య విలసద్విద్యాంకురాకారయా
ద్విజ్జత్పంక్తి సమద్వయోజ్జ్వలయుతా ! సిడ్నీపురీ శారదా !! 25.

శా. కస్తూరీ నవనాగవల్లిదళ ముక్తాచూర్ణ సల్లేపితా
తాంబూలాన్ పరిసేవనే పరిమళాన్ విశ్వాన్ పరివ్యాప్తయా
కర్పూరాన్విత వీటికా ముద సమాకర్షాతి దిగ్గంతరా !
సానందానుభవానుభావ కలితా ! సిడ్నీపురీ శారదా !! 26.

(9-1-2004 శుక్రవారం)

*శ్లో. నిజసల్లాప మాధుర్య వినిర్భర్త్సిత కచ్ఛపీ !*

*మందస్మిత ప్రభాపూర మజ్జత్కామేశ మానసా !!* *11*

శా. వాణీవీణ నినాద నిక్వణ భవచ్చారిత్ర్య గాయంతినః

త్వయ్యంగీకృత సాధుభాషణతయా కింతుల్యయాద్గీతికాః

చోళేనా నిభృతేన వీణ తవ సత్సల్లాప మాధుర్యయా

నిర్భర్త్సిస్మయ కచ్ఛపీ ! వరకృపా ! సిడ్నీపురీ శారదా !! 27.

శా. సానందాస్మిత సుందరేందువదన జ్యోత్స్నా నిమజ్జత్వతాన్

విశ్వాధీశ మహాతపస్వి మనసోల్లాసానురంజన్మయా !

యన్మందస్మిత సప్రభాకలిత మజ్జత్కామ సర్వేశ యా

మానస్యాదభినందనీయ హసితే ! సిడ్నీపురీ శారదా !! 28.

(16-1-2004 శుక్రవారం)

*శ్లో. అనాకలిత సాదృశ్య చిబుకశ్రీ విరాజితా !*

*కామేశబద్ధ మాంగళ్యసూత్ర శోభిత కంధరా !!* 12

శా. విశ్వం దర్పణ బింబమాన శివరూపజ్జీవ సర్వాత్మకమ్
త్వయ్యాదర్శముఖేన వీక్ష్య సుముఖం కింతుల్య సౌందర్యయా?
త్వయ్యక్షే చిబుకం యనాకలిత సాదృశ్యస్య వైరాజతా !
నిత్యశ్శోభన వైభవాన్వితముఖీ ! సిడ్నీపురీ శారదా !! 29.

శా. లోకాధీశ్వర ప్రేమచిహ్న ఘన మాంగళ్య ప్రభాసాన్వితా !
వాగర్థాన్విత హంససంయుతనిధీ వైశుద్ధచక్రస్థిత
శ్రీ కామేశ నిబద్ధమంగళ ప్రభాసూత్రస్తు సత్కంథరా !
సృష్టిర్జీవన సర్వమంగళగళా ! సిడ్నీపురీ శారదా !! 30.

(23-1-2004 శుక్రవారం)

*శ్లో. కనకాంగద కేయూర కమనీయ భుజాన్వితా !*

*రత్నగ్రైవేయ చింతాక లోలముక్తా ఫలాన్వితా !!* 13

శా. ధర్మం రక్షతి దుష్ట శిక్షతి జనాభీష్ట ప్రసాదాన్వతే !

జ్ఞాన ధ్యాన దమః ప్రసాదకలితే ! యజ్ఞాన విధ్వంసతే !

సంపద్వైభవ శోభితేన కనకత్కేయూర బాహూన్వతే !

విశ్వం పాలన దీక్షితాద్భుతభుజే ! సిడ్నీపురీ శారదా !! 31.

శా. రక్తారుణ్య ప్రభావిశేష కలితాన్ కంఠాసుభూషాన్వితా !

ముక్తస్సంగ ప్రమోదమాన నిలయద్వైశుద్ధచక్రాలయా !

శుక్తామౌక్తికరత్నభూషణ లసత్ గ్రైవేయ చింతాక లో

లా ముక్తా సుఫలాన్వితా ! గిరిసుతా ! సిడ్నీపురీ శారదా !! 32.

(30-1-2004 శుక్రవారం)

*శ్లో॥ కామేశ్వర ప్రేమరత్న మణిప్రతిపణస్తనీ !*

*నాభ్యాలవాల రోమాళి లతాఫల కుచద్వయీ ॥* 14

శా. దివ్యానంద మనోభిరామకలితా ప్రాణేశ ప్రేమాస్పదా !

జీవేశ ప్రణవస్య యోగ విపుల వ్యాపార పారీణతా !

యా కామేశ్వర ప్రేమరత్న మణినా ప్రత్యత్పణస్తన్య సం

పూర్ణ ప్రేమసుధా నిధాన జననీ ! సిద్ధీపురీ శారదా !! 33.

శా. పుష్పాస్త్రాయుధ తేజకుండ ప్రభవాన్ లీలావిలాసత్ఫలాన్

ద్వేచక్రాత్ సమయోగనాళఘనతా యావేశతానందయా !

ఊర్ధ్వ వ్యాపిత కాంతికారణయుతా ! నాభ్యాలవాలాంచితా

రోమాళీ లత సత్ఫలా కుచయుగే ! సిద్ధీపురీ శారదా !! 34.

(5-2-2004 గురువారం మాఘపౌర్ణమి)

*శ్లో. లక్ష్యరోమలతాధారతా సమున్నేయ మధ్యమా !*
*స్తనభారదళన్మధ్య పట్టబంధ వళిత్రయా !!* *15*

శా. జీవాధార సుధానుపూర ప్రథితా ! సంపూర్ణ చైతన్యతా !
లోకాలోక సమన్వయాధృత తులాసౌష్ఠవ్య సంశోభితా !
ఆధారస్థిత లక్ష్యరోమలతికా ! యౌద్ధుర్య సన్మధ్యమా !
సౌభాగ్యాఖ్య నితంబ మండిత వరా ! సిడ్నీపురీ శారదా !! 35.

శా. ఊర్ధ్వాన్మధ్య యథాదిలోక ప్రభవాన్ సద్యోగ ప్రద్యోతితా !
సూక్ష్మస్థూల సకారణాయుత మహాసౌభాగ్య సల్లక్షణా !
పట్టాద్బంధవళిత్రయా ! ఘనధియా ! పాపౌఘ విధ్వంసయా !
వక్షోభారదళాని మధ్య వళినా ! సిడ్నీపురీ శారదా !! 36.

(6-2-2004 శుక్రవారం)

*శ్లో. అరుణారుణ కౌసుంభ వస్త్రభాస్వత్కటీతటీ !*

*రత్నకింకిణికారమ్య రశనాదామ భూషితా !!* 16

శా. జ్ఞానానంద మహానురాగ కలితా ! సంభావితా ప్రాజ్ఞతా !

జాగృత్ చేతన సర్వసృష్టి జననీ ! సర్వాంతరాత్మన్మణీ !

శక్తిర్జ్ఞాన సువర్ణ కాంతి యరుణా కౌసుంభ వస్త్రాన్వితా !

భాస్వత్ కట్యతిభాసమాన ఘనతా ! సిడ్నీపురీ శారదా !! 37.

శా. మంత్రోత్పాదిత సర్వశబ్దఝుణతా సంరావకారాన్వితా !

తంత్రాన్మూల నితంబభారనియతా ! తన్వాసుసంశోభితా !

రత్నత్కింకిణికా సురమ్యరశనాదామద్విభూషాన్వితా !

సౌభాగ్యాయుత సర్వభూషణయుతా ! సిడ్నీపురీ శారదా !! 38.

(13-2-2004 శుక్రవారం)

*శ్లో. కామేశజ్ఞాత సౌభాగ్య మార్దవోరుద్వయాన్వితా !*

*మాణిక్యమకుటాకార జానుద్వయవిరాజితా !!* 17

శా. సర్వజ్ఞస్వధివాంఛితా సహచరీ ! శక్తిర్మయీ ! చిన్మయీ !
సౌభాగ్యాఖ్య సమార్దవాఖ్య ఘనమంత్రాధీశ వశ్యంకరీ !
మాహైశ్వర్య విభూతి చేతనతయా ! కామేశవిజ్ఞాత సత్
సౌభాగ్యత్ ఘన మార్దవోరుయుగళా ! సిద్దీపురీ శారదా !! 39.

శా. సద్యద్యుక్తి సుధీప్రయుక్తి వరదీప్తానైకశక్త్యాన్వితా !
విద్వత్ శోభిత ధర్మకార్యనిరతా ! నిష్ఠా వివేకార్థతా !
మాణిక్యాన్మకుటాకృతా వరమృదుర్జానుద్వయారాజితా !
దుష్టశ్శిక్షణ శిష్ట రక్షణ ధృతా ! సిద్దీపురీ శారదా !! 40.

(20-2-2004 శుక్రవారం)

*శ్లో. ఇంద్రగోప పరిక్షిప్త స్మరతూణాభ జంఘికా !*

*గూఢగుల్ఫా! కూర్మపృష్ఠ జయిష్ణు ప్రపదాన్వితా !!* *18*

శా. పుష్పాస్త్రాస్వనిషంగతేజవిభవా ! రక్తారుణాధీరతా !
కామారిన్మనసాభిరంజనకృతా ! కందర్పదర్పాహతా !
ఇంద్రాణీనుత ! ఇంద్రగోపపరికృత్యా మారతూణాభ జం
ఘా ! విశ్వాధిప మానసాధివసినీ ! సిడ్నీపురీ శారదా !! 41.

శా. లక్ష్మీవాస సరోజ విశ్వజయతత్ పాదత్కిరీటాకృతా !
యోగాభ్యాసవిధౌ విధాన నిరతత్పద్మాసనే సుస్థితా !
సర్వజ్ఞానవివేక సన్నుత మహాకాంత్యుజ్జ్వలాలాసితా !
రంజత్కింకిణి గూఢగుల్ఫ విదితా ! సిడ్నీపురీ శారదా !! 42.

శా. చాతుర్వేద ప్రశస్తభావన మహావాక్యేన సంకీర్తితా !
సంసారార్ణవ తారణైక మహిమోపేతాన్వితా సత్పదా !
మోక్షార్థ ప్రతిపాదితా ! వరమహానిర్వాణసౌభాగ్యదా !
కూర్మత్పృష్ఠ జయిష్ణుపాద విలసే ! సిడ్నీపురీ శారదా !! 43.

(27-2-2004 శుక్రవారం)

*శ్లో. నఖదీధితి సంఛన్న సమజ్జన తమోగుణా !*

*పదద్వయ ప్రభాజాల పరాకృత సరోరుహా !!* 19

శా. బ్రహ్మేంద్రాది సురాన్నమస్కృత కిరీటోజ్జ్వల్య కాంతిర్యుతా !
జ్వాలార్కేందు మయూఖకాంతి విలసత్ పాదాంగుళీ సంయుతా !
సత్కాంతిర్ నఖదీధితిః వరతమో సంఛన్న ప్రజ్ఞాన్వితా !
అజ్ఞానస్తిమిరాపహారకరణా ! సిద్ధీపురీ శారదా !! 44.

శా. లక్ష్మీవాణి నివాసమందిర లసత్కాంతేన తుల్యైర్యుతా !
విష్ణుబ్రహ్మ సురాధినాధ వర సంపూజ్యేతి సంస్థానతా !
సత్యత్కాంతియుతా ! పదద్వయప్రభాజాలా తిరస్కార ప
ద్మానేకాద్భుతి పావనాంఘ్రియుగళా ! సిద్ధీపురీ శారదా !! 45.

(5-3-2004 శుక్రవారం)

*శ్లో. శింజాన మణిమంజీరమండిత శ్రీ పదాంబుజా !*

*మరాళీ మందగమనా మహాలావణ్యశేవధిః !! 20*

శా. శ్రావ్యద్గీతిక శ్రేష్ఠశబ్దకృతవాన్ సత్పాదుకా మంత్రయా !
శ్రీ పృథ్వీ పరతత్వభాగ్య ఘన సామ్రాజ్యేతి ప్రాసాదయా !
శింజానాన్మణిమంజరీ విలసత శ్రీ పాదపంకేరుహా !
భక్తిర్ముక్తి ప్రసాదపాద విలసే ! సిడ్నీపురీ శారదా !! 46.

శా. సోహం హంస సచేతనా విరచితం శ్వాసాస్తు సంకేతనా !
యోగశ్శక్తి సుషుమ్న మార్గ గమనాల్లక్షణ్య స్వాభావికా !
సౌందర్యాన్విత శోభమాన పదచాలోల్లాస దర్పాధృతా !
రాజన్మత్తమరాళమందగమనా ! సిడ్నీపురీ శారదా !! 47.

శా. లక్ష్మీవాణి నిషేవితా వరగుణా సౌందర్య లావణ్యతా !
సౌజన్యార్ణవ సంవృతా త్రిజగతీ వ్యాప్తాయమేయాకృతా !
స్వర్గస్త్రీ పరిభావి సుందర మహాలావణ్యతాశేవధిః !
సమ్యక్ చేతన సర్వలోక వినుతా ! సిడ్నీపురీ శారదా !! 48.

(6-3-2004 శనివారం ఫాల్గుణపౌర్ణమి)

*శ్లో. సర్వారుణా౽నవద్యాంగీ సర్వాభరణభూషితా !*
*శివకామేశ్వరాంకస్థా శివా స్వాధీనవల్లభా !!* 21

శా. జ్ఞానాద్భాసిత శోభితానన నవార్కారుణ్య తారుణ్యయా
ప్రేమానంద శుభాభిధాన నిలయా ! యారుణ్య మానస్వినా !
చైతన్యాద్భుత ప్రాభవాన్విలసితా ! సర్వారుణా రాజితా !
సౌవర్ణాద్వరవర్ణ కాంతిలతికా ! సిద్ధీపురీ శారదా !! 49.

శా. సద్యత్ శోభిత మస్తకే ! సునయనే ! సద్గండభాగోన్నతే !
నాసోష్ఠ్యం చిబుకం గళే కుచయుగే హస్తేచ యూరూ పదాన్
ఆపాదశ్శిర శోభితేన యనవద్యాంగీ శుభాకారిణీ !
శాస్త్రార్థ ప్రతిపాద లక్షణయుతే ! సిద్ధీపురీ శారదా !! 50.

శా. మాణిక్యాన్మకుటాన్వితా మణిగణా చూడామణీ శోభితా !
రత్నానేక సువర్ణహార ధరతా ! కేయూరహారోజ్జ్వలా !
సౌవర్ణాద్రశనా విలాస మణిమంజీరాస్తు సద్భూషితా !
సర్వాద్యాభరణాన్ విభూషిత వరా ! సిద్ధీపురీ శారదా !! 51.

శా. సద్యత్ శోభన కామమానస మహాయోగేశ్వరాలింగితా !
బిందుః కేంద్ర ప్రమాణసంయుతవరా ! బ్రహ్మాండ విస్తారితా !
లోకాలోక విసృష్టికారణ శివాకామేశ్వరాంకస్థ యా
విశ్వవ్యాపిత శక్తిమూర్తి మహితా ! సిద్ధీపురీ శారదా !! 52.

శా. అవ్యక్తాఖిల బిందుమాత్ర శివరూపానంద సత్యాత్మనా !

సోకామాయత సుప్రజా బహుళ వాంఛామూర్తి రూపాశివా !

యా బ్రహ్మాండ పరీత సర్వసుగుణాధారా ! బుధారాధితా !

సర్వైశ్వర్యప్రదా ! శివా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 53.

శా. విశ్వాధీశ సమస్త దైవతవరాధ్యక్షార్థ తన్వంగినా

సర్వజ్ఞేన పరాక్రమేన యతులాధీశాన్మనోహారిణీ !

యోగధ్యాన తపోనిధాన యభవ స్వాధీన యా వల్లభా !

భక్తానుగ్రహకారిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 54.

(12-3-2004 శుక్రవారం)

*శ్లో. సుమేరు శృంగమధ్యస్థా శ్రీమన్నగరనాయికా !*

*చింతామణి గృహాంతస్థా పంచబ్రహ్మాసనస్థితా !!* 22

శా. బ్రహ్మాండాంతర శక్తిమాత్ర ధ్రువదండాధార మూలస్థితా !
నాడీయోగ సుషుమ్న యగ్రకమలాన్మధ్యేన సద్వాసితా !
శ్రీచక్రాంతర కేంద్రబిందు వరమధ్యాదేశ శ్రీసంయుతా !
వామా ! ధీర ! సుమేరుశృంగ నిలయా ! సిడ్నీపురీ శారదా !! 55.

శా. దేవశ్శిల్పి మయేన నిర్మిత మహా సౌభాగ్య గాంభీర్యతాన్
శ్రీవిద్యానగరేన సుస్థితసదా విశ్వాస్తు సత్వాలయా !
ఐశ్వర్యాన్విత శోభమాన వరరాజ్ఞీ ! సర్వప్రాజ్ఞీమణీ !
శ్రీమత్ పట్టణనాయికా ! గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 56.

శా. స్వప్రాకాశ ప్రసార మానస గణా కామార్ధ ముక్తామణీ !
కుడ్యాలంకృత సౌధవాస ఘన దాతృత్వాధి సంశోభితా !
జ్ఞానాద్దాన కృతాభిమాన సదనశ్చింతామణీసద్గృహాం
తస్థా ! స్థాణుమనోవికాస కలితా ! సిడ్నీపురీ శారదా !! 57.

శా. బ్రహ్మ విష్ణు సదాశివేశ్వరవరా రుద్రాస్తు బ్రహ్మాఖ్యతా !
త్రిగ్రంధిర్గత ఈశ్వరాభిగమనాన్మార్గా సుషుమ్నాస్థితా !
భూతానాం దిశదేవతా ప్రణవనాదోల్లాస బ్రహ్మైర్యుతా !
పంచబ్రహ్మాసదాసనస్థితవరా ! సిడ్నీపురీ శారదా !! 58.

(19-3-2004 శుక్రవారం)

*శ్లో॥ మహాపద్మాటవీసంస్థా కదంబవనవాసినీ !*

*సుధాసాగరమధ్యస్థా కామాక్షీ కామదాయినీ !!* *23*

శా. ఓజస్తేజసహస్రభాను ప్రభవా శక్త్యాదిగమ్యార్థయా !
సాహస్రార మహాసుపద్మనిలయా షట్పద్మమార్గానుగా !
అర్కస్తేజసచేతనాన్విత మహాపద్మాటవీసంస్థయా !
సర్వజ్ఞస్య భవానురాగలహరీ ! సిడ్నీపురీ శారదా !! 59.

శా. సర్వజ్జీవకచేతనాయుత జగత్సృష్ట్యానుసంధాయినీ !
కాదంబాటవిమధ్యవాసవిలసే చింతామణీ సద్గృహే !
ఆపస్సంధిత నీపవృక్షవనవాసాధీశ సంశోభితే !
కాదంబాద్వనవాసినీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 60.

శా. సూక్ష్మార్థాయుత బిందురూపవిషయద్విజ్ఞానపాథోధినః
శ్రీ చక్రాంతరబిందుమధ్యకమలస్సాహస్రపద్మాలయే !
సర్వం ధారణధారితా వరసుధాసింధోస్తుమధ్యేస్థితా !
దేవానాంచ తవాజ్ఞబద్ధ నియతా ! సిడ్నీపురీ శారదా !! 61.

శా. కామాకార విలాససుందరతరా ! యాదివ్యనేత్రోత్పలా !
సర్వాభీష్ట సదాశివాస్తు నయనానందానుసంధాయితా !
జ్ఞానాక్షీ ! వరదాభయాక్షి ! విలసత్పద్మాయతాక్షీ ! శివా
కామాక్షీ ! వరభక్తవీక్షణకరీ ! సిడ్నీపురీ శారదా !! 62.

శా. సర్వైశ్వర్యశుభాప్రభాసవరదా ! కామేశ్వరార్ధాన్వితా !
సర్వజ్ఞాన సమున్నతాఖిలతికా ! సర్వజ్ఞ ప్రేమాస్పదా !
భక్తాభీష్టద సర్వమంగళకరీ ! బాలా వినోదన్మయీ !
కామేశ్వర్యుత కామదాయిని వరా ! సిద్దీపురీ శారదా !! 63.

(21-3-2004 ఆదివారం వసంత నవరాత్రి ఉత్సవాలలో మొదటిరోజు)

*శ్లో. దేవర్షిగణసంఘాత స్తూయమానాత్మవైభవా !*

*భండాసుర వధోద్యుక్త శక్తిసేనా సమన్వితా !!* *24*

శా. దైవశ్శక్తి తపఃప్రశస్తి గణతంత్రైర్యుక్తి స్తోత్రాత్పదాన్

బ్రహ్మాణాం వరసంఘుతాక్షరపదాస్తోత్రాణి కీర్త్యుజ్జ్వలా

దేవర్షీగణసంఘుతస్తు విలసత్ సంస్తూయమానాత్మ స

ద్వైభవ్యాన్విత భాసమానసయుతా ! సిడ్నీపురీ శారదా !! 64.

శా. షడ్వర్గాన్ దురహంకృత ప్రకృతికం యజ్ఞానకామాన్వితం

సత్త్వజ్ఞాన వినీత తత్వనిలయం దైవాధిశక్త్యాత్మకం

సంగ్రామాన్ సురసేనవాహినిపతే ! భండాసురాన్వధ్యతా

నుద్యుక్తాన్ వరశక్తివాహినియుతే ! సిడ్నీపురీ శారదా !! 65.

(22-3-2004 సోమవారం వసంతనవరాత్రి ఉత్సవాలలో రెండవరోజు)

*శ్లో. సంపత్కరీ సమారూఢ సింధురవ్రజసేవితా !*
*అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటికోటిభిరావృతా !!* 25

శా. శబ్దాదీన్ విషయా మహాగజసమారోహణ్య సందోహతా !
హస్తాలంకృత యంకుశోద్భవ రణత్కోలాహలాన్వీక్షతా !
సంపత్కారి సమాధిరూఢ వర సింధుర్యస్తు సంసేవితా !
ఐశ్వర్యాది సమస్తభావలహరీ ! సిడ్నీపురీ శారదా !! 66.

శా. త్వక్చక్షాదిక యింద్రియాఖ్య విషయాల్లోలాశ్వమారోహితా !
పాశాలంకృత సాపరాజిత మహాశక్త్యాశ్వ యాధిష్ఠితా !
అశ్వారూఢ యధిష్ఠితాశ్వ వరకోటిత్కోటిభిః సంవృతా !
నిత్యజ్ఞానసదానుమోదమహితా ! సిడ్నీపురీ శారదా !! 67.

(23-3-2004 మంగళవారం వసంత నవరాత్రి ఉత్సవాలలో మూడవరోజు)

*శ్లో. చక్రరాజరథారూఢా సర్వాయుధ పరిష్కృతా !*
*గేయచక్రరథారూఢ మంత్రిణీ పరిసేవితా !!* *26*

శా. ప్రజ్ఞాతీత సహస్రపద్మవరకేంద్రస్థాన సద్వాసితా !
అజ్ఞానాహృత యాయుధాన్విత వరామ్నాయాంగ నిత్యాధి య
ద్దైవశ్రీ వరచక్రరాజరథయారూఢాస్తు సర్వాయుధా
లంకారా ! సురనాయకా పరివృతా ! సిడ్నీపురీ శారదా !! 68.

శా. షోడశ్యాద్ఘనశక్తిమూర్తిమహితా ! నిత్యాస్తు సంసేవ్యతా !
తేజోమూర్తి ప్రధానమంత్రిణి వరశ్యామాభిధా కీర్తితా !
గేయశ్చక్రరథాధిరూఢ వర శోభామంత్రిణీ సేవితా !
సర్వశ్శక్తిమయీ ! కృపావిశేషణమయీ ! సిడ్నీపురీ శారదా !! 69.

(24-3-2004 బుధవారం వసంత నవరాత్రి ఉత్సవాలలో నాల్గవరోజు)

*శ్లో. కిరిచక్రరథారూఢా దండనాథా పురస్కృతా !*

*జ్వాలామాలినికా క్షిప్తవహ్నిప్రాకారమధ్యగా !!* *27*

శా. దండాలంకృత శక్తివాహిని మహావారాహిదేవి ప్రభా
శౌర్యోద్దండ పరాక్రమా ! ఘనమదాహంకార నిర్విక్రమా !
ప్రఖ్యాతక్కిరిచక్రరాజరథ యారూఢాధి దండాయుధా
నాథాధీశ పురస్కృతా ! సురనుతా ! సిద్దీపురీ శారదా !! 70.

శా. ఆత్మస్థాన సునిశ్చితాన్విలసతా ప్రాసాదసన్మధ్యయా
సోహం యోగ మహానుభూతి మహితాయానందసల్లీనయా !
జ్వాలామాలినికా వినిర్మిత మహాప్రాకార సన్మధ్యగా !
వహ్నిజ్వాల పరీవృతా ! గిరిసుతా ! సిద్దీపురీ శారదా !! 71.

(25-3-2004 గురువారం వసంత నవరాత్రి ఉత్సవాలలో ఐదవరోజు)

*శ్లో. భండసైన్యవధోద్యుక్త శక్తివిక్రమ హర్షితా !*

*నిత్యాపరాక్రమాటోప నిరీక్షణ సముత్సుకా !!* *28*

శా. దోర్దండా ద్దురహంకృతా సురవరాన్ దోర్వీర్య సంహారతా !

స్కంధావార మహాసుయోధ మహతా సంసేవితా హర్షితా !

భండస్సైన్యవధార్ధమాత్ర కలితా నుద్యుక్త శక్తిత్వ స

ద్విక్రమ్యాభి ప్రహర్షితా ! గుణలతా ! సిడ్నీపురీ శారదా !! 72.

శా. ధృత్యోత్సాహ మహాతిశక్తి విలసత్ పంచద్దశాదేవతాః

దుష్టస్కంధగణాధిపాన్నిహత సత్సాహస్రవీర్యాన్వితా !

నిత్యాసత్యపరాక్రమా వర నిరీక్షణ్యాతి సంయుత్సుకా !

అజ్ఞానస్తిమిరాపహార కలితా ! సిడ్నీపురీ శారదా !! 73.

(26-3-2004 శుక్రవారం వసంత నవరాత్రి ఉత్సవాలలో ఆరవరోజున లలితా సహస్రనామ, దీప పూజ)

*శ్లో. భండపుత్రవధోద్యుక్త బాలావిక్రమనందితా !*

*మంత్రిణ్యంబా విరచిత విషంగవధతోషితా !!* *29*

శా. ఇంద్రశ్శత్రు యమిత్రకాది యసురాదుర్గర్వ సంహారతా !

అంతర్యామిత విభ్రమత్కృత మహామాయాసురీసంహృతా !

భండాపుత్రవధానురక్త వరబాలావిక్రమానందితా !

సర్వాభీష్టప్రదాభిమంత్రమహితా ! సిడ్నీపురీ శారదా !! 74.

శా. వాంఛాపూరిత మోహలంపటతమ వ్యాసంగ నిర్మూలితా !

భండదైత్యసహోదరప్రతిహతా సద్విక్రమాశోభితా !

మంత్రిణ్యంబకృతా విషంగవధ తోషిత్వానురాగైర్యుతా !

శ్యామా ! భీమపరాక్రమాన్విలసతా ! సిడ్నీపురీ శారదా !! 75.

(27-3-2004 శనివారం వసంత నవరాత్రి ఉత్సవాలలో ఏడవరోజు)

*శ్లో. విశుక్రప్రాణహరణా వారాహీ వీర్యనందితా !*

*కామేశ్వర ముఖాలోక కల్పిత శ్రీ గణేశ్వరా !!* 30

శా. కామత్క్రోధ మత్సరాది విగుణాన్నిర్మూలితా దేవతా !

భండద్దైత్యక బాహుజన్యకవధానుద్యుక్త సంసక్తతా

శక్తిర్మాత్ర విశుక్రప్రాణహరణా వారాహి వీర్యన్నుతా !

యోగాధిష్ఠ రహస్యమంత్ర మహితా ! సిద్ధీప్సురీ శారదా !! 76.

శా. దౌర్మంత్ర్యాః జయవిఘ్ననామక శిలాయంత్రానుపాసిత్వతాన్

హాసానీత సమాదరప్రియతమా సద్వీక్షతేకక్షణాన్

శ్రీ కామేశ ముఖావలోకన ప్రభాకల్పేన విఘ్నేశ్వరా !

దైత్యాన్మర్దన విఘ్ననాశనకరీ ! సిద్ధీప్సురీ శారదా !! 77.

(28-3-2004 ఆదివారం వసంత నవరాత్రి ఉత్సవాలలో ఎనిమిదవరోజు)

*శ్లో. మహాగణేశ నిర్భిన్న విఘ్నయంత్ర ప్రహర్షితా !*
*భండాసురేంద్ర నిర్ముక్త శస్త్ర ప్రత్యస్త్రవర్షిణీ !!* 31

శా. దుష్కార్యార్థ విశుక్రప్రేరిత శిలాయంత్రాని నిర్వీర్యతాన్
సత్కార్యాన్ విజయానుకూల్య వరదా సంపూజయేత్ సర్వదా
విఘ్నాధీశ మహాగణేశ నిహతద్విఘ్నాఖ్య యంత్రౌత్సుకా
గాణాపత్య సదావినోద మనసా ! సిద్ధీపురీ శారదా !! 78.

శా. శక్తిస్సైన్య నిరోధితామనుగతా సర్వాయుధాన్ ప్రేరితా !
రాక్షస్యాధిపతిప్రయోగ వికలాన్ శస్త్రార్థ సంపన్నతాన్
భండానామసురేంద్ర చాలిత కళానిర్ముక్త శస్త్రైర్యుతా
ప్రత్యస్త్రాధికవర్షిణీ ! రణఘృణీ ! సిద్ధీపురీ శారదా !! 79.

(29-3-2004 సోమవారం వసంత నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిదవరోజు)

*శ్లో. కరాంగులి నఖోత్పన్న నారాయణదశాకృతిః !*

*మహాపాశుపతాస్త్రాగ్ని నిర్ధగ్ధాసురసైనికా !!* *32*

శా. భండద్దైత్య మహాస్త్రజన్యవిభవస్సంహార నుద్యుక్తతాన్
నారాయణ్యధికృత్యజీవగణ పంచావస్థ ప్రాభావితాన్
హస్తాంగుళ్య నఖాతుజన్య దశకృత్‌నారాయణాన్ హర్షితా
లీలామాత్ర వినోద విశ్వజననీ ! సిడ్నీపురీ శారదా !! 80.

శా. రక్షోసైన్య సమూలనాశన కృతానేకైక యస్త్రాన్వితా !
సర్వాధీశ సదాశివాధిగణ దైవశ్శక్తి సంధీయతా !
అజ్ఞానాసురభావనాహరిణి ! మాహాపాశుపత్యాస్త్ర యా
గ్నిర్ధగ్ధాసురసైనికా ! గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 81.

(30-3-2004 మంగళవారం వసంత నవరాత్రి ఉత్సవాలలో పదవరోజున శ్రీ రామనవమి)

*శ్లో. కామేశ్వరాస్త్ర నిర్దగ్ధ సభండాసుర శూన్యకా !*

*బ్రహ్మోపేంద్ర మహేంద్రాది దేవసంస్తుత వైభవా !!* 33

శా. శుద్ధజ్ఞానపదాత్మకం సువిమలం యజ్ఞాన విధ్వంసకం
కాలాంతప్రళయాగ్నికీలవలయా న్నిర్మూల శక్త్యాత్మికం
కామేశ్వర్గణతాస్త్ర దగ్ధనగరీ భండాసురా శూన్యకా !
శత్రుశ్శేష నిహంత సంతసభరీ ! సిడ్నీపురీ శారదా !! 82.

శా. దేవానుద్ధర జాతవేదజనితా దైత్యాని విధ్వంసతా !
ముఖ్యోద్యోగ ప్రధానపట్టణయుతా భండాసురాన్ వధ్యతా !
బ్రహ్మోపేంద్ర మహేంద్రదేవ ప్రముఖా సంస్తుత్య సద్వైభవా !
సంగ్రామాద్విజయస్య హర్ష మహితా ! సిడ్నీపురీ శారదా !! 83.

(2-4-2004 శుక్రవారం)

*శ్లో. హరన్నేత్రాగ్ని సందగ్ధ కామసంజీవనౌషధిః !*

*శ్రీ మద్వాగ్భవకూటైక స్వరూప ముఖపంకజా !!* 34

శా. ఆసక్త్యానుభవానుభూతి యుగసంకేతానుభవ్యాత్మనా !
కాలాస్య ప్రళయాంతసృష్టి పునరుజ్జీవాభి సంజీవనీ !
కామాన్వారిణి ! ప్రేమరూపిణి ! హరాన్నేత్రాగ్ని సందగ్ధ కా
మాత్సంజీవన యౌషధీ ! వరనిధీ ! సిడ్నీపురీ శారదా !! 84.

శా. ఆధ్యాత్మాత్మిక పాంక్తవర్గ విదితాన్ యారంభకూటాక్షరాన్
మంత్రాధీశ సమస్త వాగ్విరచితా శోభాయితా ! ధీయుతా !
శ్రీ మద్వాగ్భవ కూటయైక వరరూపా సన్ముఖా పంకజా !
విద్యాదాయిని ! సూక్ష్మధర్మ విలసే ! సిడ్నీపురీ శారదా !! 85.

(5-4-2004 శుక్రవారం చైత్రపౌర్ణమి)

*శ్లో. కంఠాధః కటిపర్యంత మధ్యకూట స్వరూపిణీ !*

*శక్తికూటైకతాపన్న కట్యధోభాగధారిణీ !!* *35*

శా. ప్రేమస్ఫూర్తి సరాగదీప్తి నిలయా హృద్దేశవాసస్థితా !

హాదిత్కూట సదక్షరావిదిత కామేశాధివాసా ! శుభా !

కంఠాధః కటిదేశమధ్య త్రిగుణత్కూటా స్వరూపా ! కృపా

పారావార మహానురాగ కలితా ! సిడ్నీపురీ శారదా !! 86.

శా. త్రీలోకాన్వయ సృష్టికర్తృమహతా ! యాధోత్రికా ! శక్తిదా !

కేంద్రాధారక మూలపీఠ నిలయా ! హ్రీంకార బీజాక్షరా !

విశ్వసృష్టి మహావిధాన వరశక్తిఃకూట ఏకత్వ యా

పన్నః కట్యధ భాగధారిణి ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 87.

(9-4-2004 శుక్రవారం)

*శ్లో. మూలమన్త్రాత్మికా మూలకూటత్రయకళేబరా !*

*కుళామృతైకరసికా కుళసంకేతపాలినీ !!* 36

శా. సర్వస్సిద్ధిప్రదాత్మ పంచదశిమంత్రాంతర్య భావస్థితా !

మంత్రానేక విభూతి పావన మహాబుద్ధ్యాత్మనా భావితా !

శక్తిర్దైవత బీజమంత్ర మహితా స్వాధిష్ఠితా ! సుస్థితా !

మూలన్మంత్రవరాత్మికా ! సుతిలకా ! సిద్ధీపురీ శారదా !! 88.

శా. శ్రీమద్వాగ్భవ హాదిశక్తి వర కూటాధీశ మంత్రాధిపా !

బీజాక్షర్విధైక వర్గ విలస స్థూలాస్తు రూపాన్వితా !

చైతన్యాకృత పూర్ణశుద్ధమనస స్సద్యాత్మలీనాకృతా !

మూలత్కూటత్రయీకళేబర వరా! సిద్ధీపురీ శారదా !! 89.

శా. సాహస్రార సుధారసాభిఘనసారా చేతనారూపిణీ !

కౌళాచార సదార్చనామృత వరాధారాభిధాన్ స్వీకృతా !

జీవల్లక్షణ సారకీలక మహాస్పృష్ట్యాధిసంచారిణీ !

రూపానేక ! కుళామృతైక రసికా ! సిద్ధీపురీ శారదా !! 90.

శా. కౌళాచార రహస్యధర్మ పరిపాలా ! ధీర శక్త్యాన్వితా !

సౌషుమ్నాఖ్యక మార్గరక్షణ గుణా సంకేత సత్వాయుతా !

వర్ణాదీని సమస్తధర్మగుణ సత్వాలాని సమ్యత్కలా

సంకేతాత్పరిపాలినీ ! యమలినీ ! సిద్ధీపురీ శారదా !! 91.

(16-4-2004 శుక్రవారం)

*శ్లో. కులాంగనా కులాంతస్థా కౌళినీ కుళయోగినీ !*

*అకులా సమయాంతస్థా సమయాచారతత్పరా !!* 37

శా. సాధుత్వం ధృతిపావనాతిగుణ సంశోభాయమానాత్మనా !
తద్విద్యాం యతిగోప్యవంతమహతాం సాధ్యంవరే సజ్జనాం
యోగానంత పవిత్రపూర్ణఫల సంయోగ్యత్వతాన్ వర్ధతా
శ్రీ విద్యత్కులయంగనా ! సురఘునా ! సిడ్నీపురీ శారదా !! 92.

శా. మూలాధారక చక్రసంస్థితవరాన్ యాంతరం సమారాధ్యతా !
సాధుస్సజ్జన మౌనియోగి నివహస్సద్భక్తి సంపూజ్యతా !
శాస్త్రార్థప్రతిపాదితా ! కులమహావిజ్ఞానసంకీర్తితా !
కౌళాంతస్థ జనాభివందితయుతా ! సిడ్నీపురీ శారదా !! 93.

శా. సర్వశ్శక్తిసమన్వయా విలసితా విద్యామధిష్ఠాత్రిణా !
మూలాధార సహస్రచక్రవిహరత్ సన్మార్గ సంధీయతా !
కౌళాచారపరాయణా వినుత ! కాలాతీత శక్త్యాత్మికా !
కౌళిన్యాఖ్య కుళాధిదైవత వరా ! సిడ్నీపురీ శారదా !! 94.

శా. ప్రాణస్సూత్రనియోజితా సకల జీవాత్మైక్య రూపాన్వితా !
సౌషుమ్న్యాదిక యోగసాధనవరా భక్తార్తి నిర్మూలితా !
బాహిర్యోగ ప్రధానతంత్ర నియమత్కౌళాని సంరక్షితా !
శ్రీ మాతా ! కుళయోగినీ ! గుణఖనీ ! సిడ్నీపురీ శారదా !! 95.

శా. సాహస్రారప్రభాన్వితా మహిత చేతోరూప లావణ్యతా !
వైవిధ్యాత్మక సర్వసృష్టికలనా ! విశ్వాధిదైవాత్మకా !
సమ్యక్‌శక్తి సుషుమ్నమార్గ చలితా ! సర్వాత్మనా చేతనా !
కౌళాచారవరాభివంద్య ! యకుళా ! సిడ్నీపురీ శారదా !! 96.

శా. అంతర్యాగ ప్రధానసాధనవిధానార్థేన సమ్యర్చితా !
ఆధిష్ఠాన యవస్థనామక యనుష్ఠానాస్తు చిన్ముద్రతా
సర్వశ్శక్తిమయీ ! భవాని ! సమయాంతస్థా ! సుసంపూజితా !
శ్రీ చక్రస్థిత ! ఈశ్వరాన్వితవరా ! సిడ్నీపురీ శారదా !! 97.

శా. అంతస్సన్ముఖ యోగదీక్ష ఘనశ్రద్ధాధీర చిత్తాగ్రతాన్
శ్రీ చక్రాంతర మంత్రమూలక విధానారాధనే ప్రీతయా !
మూలాధారక శక్తియోగ సమయాచారాద్గుణా తత్పరా !
ఏకత్వస్సదుపాస్య భావితవరా ! సిడ్నీపురీ శారదా !! 98.

(23-4-2004 శుక్రవారం)

*శ్లో. మూలాధారైకనిలయా బ్రహ్మగ్రంథి విభేదినీ !*
*మణిపూరాంతరుదితా విష్ణుగ్రంథి విభేదినీ !!* 38

శా. జన్మస్థాన సుసంస్థితా ! సకల ప్రాణాధార సంశోభితా !
న్యాసాకారిత మూలతారక వరా చక్రాంతరాళస్థితా !
భావాతీత ప్రభావ భాసురయుతా ! యోగార్థ సిద్ధిప్రదా !
మూలాధార ప్రభాసితైక నిలయా ! సిడ్నీపురీ శారదా !! 99.

శా. అజ్ఞానాత్మక రూపగ్రంథికరజః ప్రాధాన్యశక్తిర్యుతా !
భేదిన్యాధృత కాలవేదిత గుణాన్ ప్రజ్ఞాతి సచ్చేతనా !
తత్స్పృష్టా తతదేదయానుప్రవిశ ద్విజ్ఞానవేదశ్రుతా !
బ్రహ్మగ్రంథి విభేదినీ ! గుణమణీ ! సిడ్నీపురీ శారదా !! 100.

శా. నాభ్యాసీదత యంతరిక్షజనితం విశ్వేశ విశ్వాత్మనా
భాస్కర్యేందుప్రభావిభాస యభయం యగ్రేర్జలాత్తత్వకం
మాతాలక్షణ ప్రేమపూర్ణనిలయం కారుణ్య తారుణ్యతాం
నాభిభ్యా మణిపూరయంతరుదితా ! సిడ్నీపురీ శారదా !! 101.

శా. స్థూలాతీత శరీరగ్రంథి గమనాత్ సూక్ష్మస్య దేహస్థితా !
ఉద్వేగానధిగమ్య సాధనయుతం యుత్సాహ సంపూరితం
మాయారూపక భౌతికాది పృథివీ తత్వాంతు విచ్ఛేదనం
విష్ణుగ్రంథి విభేదినీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 102.

(30-4-2004 శుక్రవారం)

*శ్లో. ఆజ్ఞాచక్రాంతరాళస్థా రుద్రగ్రంథి విభేదినీ !*

*సహస్రారాంబుజారూఢా సుధాసారాభివర్షిణీ !!* 39

శా. విజ్ఞానాన్విత సర్వవస్తువిదితా ! యానందకేంద్రైర్యుతా !

ప్రజ్ఞానేక విశేష సత్వసమతా ! సద్విద్వతా శోభితా !

కల్పానల్ప వికల్పశూన్య మనసా శోభాయమానాన్వితా !

ఆజ్ఞాచక్రవరాంతరాళ నిలయా ! సిడ్నీపురీ శారదా !! 103.

శా. భిద్యంతే మనసేతి గ్రంథి విషయాః ఛిద్యంతి యస్సంశయాః

క్షీయంతే యది సంకుచిత్వమనసా సుజ్ఞాన సంవర్ధతాం

సూక్ష్మస్థూల విభేద సిద్ధి దదతాం మోక్షార్థసిద్ధిప్రదాం

రుద్రగంథి విభేదినీ ! వరమణీ ! సిడ్నీపురీ శారదా !! 104.

శా. మూలప్రజ్ఞ నివాసకేంద్రమనసస్సాహస్రపద్మాదళే

తత్పద్మ ప్రతిభా సమన్విత తపశ్శక్త్యాభి సంశోభితే !

గ్రంథిర్భేద శివానుయోగచలిత స్స్వర్గాధివాసాన్ సహ

స్రారాంభోజవరాధిరూఢ మహితా ! సిడ్నీపురీ శారదా !! 105.

శా. సాహస్రార వినీతధీరమహితా చంద్రాసుధామండితా !

అగ్నిత్తత్త్వ మహత్వతేజ సహితశ్శక్తీ సమీచ్యాన్ సుధాన్

ధారాపాత ప్రసారధారిత సుధాసారాభివర్షిణ్యతా !

యాత్మత్తేజ ప్రభావభాసురవరా ! సిడ్నీపురీ శారదా !! 106.

(4-5-2004 మంగళవారం వైశాఖపౌర్ణమి)

*శ్లో. తటిల్లతా సమరుచి షట్చక్రోపరి సంస్థితా !*

*మహాసక్తిః కుండలినీ బిసతంతు తనీయసీ !!* 40

శా. విద్యుత్స్వర్గ సులేఖభాసురప్రభాపూర్ణేన వైరాజతా !
నాడీమధ్య సహస్రపత్రకమలాత్క్రాంతేవ సమ్మోహితా !
యోగాభ్యాస మహానుభావ హృదయస్థిష్ఠంతు విద్యుల్లతా !
జ్ఞానాతీత ! తటిల్లతా సమరుచీ ! సిడ్నీపురీ శారదా !! 107.

శా. మూలాధారకదేహభాగ వరచక్రోపర్య పద్మస్థితా !
సౌధాసాగర శ్రీపురాంతర మణిద్వీపే గృహాంతస్థితా !
లోకాధీశ్వర భావనావిహరతా ! విశ్వాన్ సదా పాలితా !
షట్చక్రోపరి సంస్థితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 108.

శా. విశ్వస్సృష్టివిధానలీన సగుణాన్ బ్రహ్మాణమాసక్తతా !
అగ్నిత్తత్త్వ సుషుమ్నశక్తి సహితాన్ బ్రహ్మైక్య సద్యోగతా !
వాగ్దేవీ పరదేవతేన యవినాభావానుసంబంధతా !
మాహాసక్తి ! సుభక్తి ముక్తి ప్రదతా ! సిడ్నీపురీ శారదా !! 109.

శా. సర్వజ్ఞాన సమస్తశక్తి మహిమాధారాధిభూతాత్మకం
నిద్రావస్థిత సర్వరూపవర మూలాధారచక్రస్థితం
యోగస్సాధిత యూర్ధ్వమార్గగమనాత్ జీవాస్తు ముక్తిప్రదా !
ఐం శ్రీం కుండలినీ ! సుయోగ సఫలీ ! సిడ్నీపురీ శారదా !! 110.

శా. బ్రహ్మస్స్వాత్రప్రబోధలక్ష్య ప్రతిపాదిత్వేతి మంత్రాన్వితా !
